**Movie:** Satyam (2003) **Song:** Pilichina Palakadu Prema **Lyricist:** Kandikonda

**Singers:** Ravi Varma,Chakri **Music Director:** Chakri

---

పల్లవి: పిలిచిన పలకదు ప్రేమ వలచిన దొరకదు ప్రేమ అందని వరమే ప్రేమ మనసుకు తొలికల వరమా

ప్రేమే మధురం ప్రేమే పదిలం ఏమీకాదో క్షణికం అన్నీ తానే ప్రణయం

ఐ లవ్ యూ లవ్ యూ రా (4)

చరణం : 1

వలపును చినుకుగ భావించా అది నా తప్పుకదా వరదని తెలిసిన ఈ తరుణం యాతన తప్పదుగా

ఎన్నేళ్లో ఎదురీత ఎన్నాళ్లీ ఎదకోత ప్రేమే ఆట కాదు గెలుపు ఓటమి లేదు లాభం నష్టం చూడకు

ప్రేమవదు తప్పుంటే అది ప్రేమది కాదే తప్పంతా ప్రేమించిన నాదే

ప్రేమ ప్రేమ ప్రేమ... (2) ॥

చరణం : 2

మనసును తరిమిన చీకటులే చెలిమిగ మారేనా ఇదివరకెరుగని ఈ బాధే కొలిమైపోయేనా

ఆపాలి ఏదోలా చెబుతావా ప్రియురాలా నీడై నీతో పాటు సాగాలనుకున్నానే

నేడే తెలిసెను నాకు ఓ చెలియా నింగీ నేల కలవవనీ నీడే మనిషిని తాకదనీ

ప్రేమ ప్రేమ ప్రేమ... (2)

ఆపిన ఆగదు ప్రేమ దాచిన దాగదు ప్రేమ మనసును కలుపును ప్రేమ మహిమలు చూపును ప్రేమ

ప్రేమే గగనం ప్రేమే సహనం ప్రేమే కాదా ఉదయం ప్రేమించాలి హృదయం

ఐ లవ్ యూ లవ్ యూ రా (4)

www.telugulyrics.org



Contributed By: Dodda Joseph Abhishek